పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# మనిషి దుఃఖము యొక్క ప్రారంభము



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Tammy S.

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2012 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

దేవుడు ప్రతీదానిని చేసెను! దేవుడు మొదట నరుని సృష్టించి, ఆదాము, అతని భార్య అయిన అవ్వతో ఏదేను వనమందు జీవించిరి.



వారు పరిపూర్ణమైన ఆనందముతో
దేవునికి లోబడుతూ ఆయన సన్నిధిలో
ఒకానొక దినమువరకు ఉండిరి ...





“ఈతోట చెట్లలో దేని
ఫలముల నైనను మీరు
తినకూడదని దేవుడు చెప్పెనా?”
అని సర్పము అవ్వను అడిగెను. “ఈ
తోటలోని ప్రతీచెట్ల ఫలములను
మేము తినవచ్చు ఒకటి
తప్ప” అని ఆమె చెప్పెను.



మేము ఆ
ఒక్క ఫలమును
ముట్టినా, తినినా,
మేము చనిపోదుము.
మీరు చావనేచావరు అని
సర్పము మోసపూరితమైన
నవ్వుతో అనెను.



మీరు దేవుని
వలే అవుతారు అని
విని. “అవ్వ ఆ చెట్టు
యొక్క ఫలమును
కావాలనుకొన్నది. ఆమె
సర్పము మాటలు వినెను
మరియు ఆ ఫలమును తినెను.

అవ్వ దేవుని తిరస్కరించిన తరువాత
ఆదామును కూడా ఆ ఫలమును
తినుటకు నడిపించెను. “లేదు నేను
దేవుని యొక్క మాటను
తిరస్కరించను” అని
ఆదాము చెప్పియుండి
యుండవలెను.





ఆదాము మరియు అవ్వ పాపము చేసినతరువాత,

వారు తాము దిగంబరులమని తెలుసుకొని, ...



... అంజూరపు ఆకులను కుట్టి
తమకు కచ్చడలను చేసుకొని వారికి వారు కప్పుకుని
దేవుని సన్నిదినుండి తొలగి పొదలో దాగొనిరి.

చల్లని సాయంకాలమున దేవుడు తోటలోనికి వచ్చెను.
ఆదాము అవ్వ ఏమి చేసిరో ఆయనకు తెలుసు.
ఆదాము అవ్వను నిందించెను, అవ్వ సర్పమును
నిందించెను. దేవుడైన యెహోవా సర్పమును
శపింపించెను. స్త్రీ ప్రసవవేదనతో
పిల్లలను కనును.



ఆదామా నీ పాపమునిమిత్తము భూమి శపించబడి ముండ్ల తుప్పలను మరియు గచ్చిపొదలను మొలిపించును. నీవు ప్రతీదినము శ్రమించి చెమటూర్చి ఆహారము తిందువు.




దేవుడు ఆదామును అవ్వను అందమైన
తోటనుండి బయటకు వెళ్ళగొట్టెను. వారు
పాపము చేసినందున, జీవమునిచ్చు
దేవుని నుండి వారు
విడదీయబడెను.!



దేవుడు వారిని బయటపెట్టుటకు
ప్రకాశవంతమైన కత్తిని చేసెను.
దేవుడు ఆదాముకు అవ్వకు
చర్మపు బట్టలను
చేసెను.


దేవుడు ఎక్కడనుండి ఆ
చర్మమును తెచ్చెను?

ఆసమయములో ఆదామునకు అవ్వకు కుటుంబము కలిగెను.

వారి మొదటి కుమారుడు, కైయీను, తోటమాలిగా ఉండెను.

వారి రెండవ కుమారుడు, హేబేలు,

గొఱ్ఱెల కాపరిగా

ఉండెను.



హేబేలు యొక్క అర్పణలను లక్ష్యపెట్టెను హేబేలు యొక్క అర్పణలను లక్ష్యపెట్టెను.



దేవుడు కైయీను యొక్క అర్పణలను లక్ష్యపెట్టలేదు. కైయీను విక్కిలి కొపము తెచ్చుకొనెను. కాని దేవుడు చెప్పెను. “నీవు సరైనదిచేసినట్లైతే, నీవు అంగీకరింపబడకుందువా?”



క్రైయీను యొక్క కోపము పోలేదు. కొంచెము సేపటి తరువాత అతడు పొలములో హేబేలు మీదపడి దాడిచేసెను–మరియు అతనిని చంపెను!



యెహూవా నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీను నడుగగా అతడు నేనెరుగనని అబద్ధము చెప్పెను. నాతమ్మునికి నేను కావలివాడనా అనెను?



దేవుడు కయీనును శిక్షించెను తననుంచి
వ్యవసాయము చేసే సామర్థ్యన్ని తీసివేసి
అతనిని ఒక దేశ దిమ్మరిగా చేసెను.



కైయీను దేవుని యొక్క సన్నిదినుండి వెళ్ళిపోయెను.
అతడు ఆదాము అవ్వ యొక్క కుమార్తెను
వివాహము చేసుకొనెను. వారు



కుటుంబముగా
ఎదిగెను.

క్రైయోను యొక్క మనమళ్ళ మరియు గొప్ప మనముళ్ళతో అతను కనుగొనిన పట్టణాని త్వరగా నింపెను.



ఆదే సమయములో ఆదాము అవ్వ యెక్క కుటుంబము త్వరగా పెరిగెను. ప్రజలు ఆ రోజులలో ఈ రోజులకంటె ఎక్కువ కాలం జీవించేవారు.



అవ్వకు కుమారుడైన షేతు జన్మించినాడు.
అవ్వ చెప్పెను, దేవుడు హేబేలునకు ప్రతిగా
నాకు షేతును ఇచ్చాడు.



షేతు దైవభక్తి గలవాడై అతడు 912 సంవత్సరాలు జీవించి అనేక మంది పిల్లలను కనెను.



ప్రపంచములోని ప్రజలందరూ ఒక తరము వెంబడి మరొక తరము వారు బహుగా చెడిపోఇరి.




దేవుడు మానవ జాతిని నాశనము
చేయాలని నిర్ణఇంచుకొనెను
మరియు....

... అన్ని జంతువులు మరియు పక్షులు కూడా. దేవుడు మనిషిని చేసినందుకు పశ్చాతాపపడెను. కాని ఒక మనిషి దేవుడుని సంతోషపరిచెను ...





ఈ మనిషి నోవహు. అతడు షేతు
వంశస్థుడు, నోవాహూ నీతిమంతుడు
మరియు నిష్కళంకమైనవాడు.
అతడు దేవునితో నడిచినవాడు.


అతడు తన ముగ్గురు కుమారులకు కూడా
దేవునికి విదేయులై ఉండుట నేర్పించెను
అప్పుడు దేవుడు నోవహును
ఒక ...


... విచిత్రమైన మరియు ప్రత్యేకమైనమార్గములో
వాడుకొనుటకు ప్రణాళికను చేసెను!

# మనిషి దుఃఖము యొక్క ప్రారంభము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రధము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము 3-6

“మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది.”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు మరలా
సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను
క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున
నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ బిడ్డగా జీవించుటకును
మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.
ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు
నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!
యోహాను 3:16